




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 18, ఆగస్టు, 2025

- అయోమయంలో ఆదివాసీలు
- పరస్పర ఆరోపణలు చేసుకుంటున్న సంఘాల నాయకులు
- పోటా పోటీగా ప్రకటనలు
- నవ్వులాటగా సంఘాల నాయకుల తీరు
- విస్తుపోతున్న గిరిజనం
- పోరాటాల లక్ష్యం నీరుగారుతున్నదెందుకు?

## నవ్విపోదురుగాక మాకేంటి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతామని వేరువేరుగా సంఘాలు ఏర్పాటు చేసుకున్న నాయకుల మధ్య ఇసుక చిచ్చు మొదలైంది. నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అంటూ ఆదివాసీ సంఘాల నాయకులు ఒకరిపై ఒకరు ఇస్తున్న పత్రికా ప్రకటనలు చూసి ఆదివాసి సమాజం విస్తు పోతుంది. తమ హక్కుల కోసం పోరాడతారనుకున్న సంఘాల నాయకులు ఈ తప్పు చేసింది నువ్వు కాదా అంటే.....ఆ తప్పు చేసింది నువ్వు కాదా అంటూ పరస్పర ఆరోపణలు చేసుకుంటుంటే ఆదివాసీ ప్రజలు మాత్రం అసలు తప్పు చేసిందెవరు అనే విషయం అర్థంకాక అయోమయంలో ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలో ఆదివాసి చట్టాల అమలు కోసం వారి హక్కుల కోసమై పోరాడడానికి స్థాపించిన ఆదివాసీ సంఘాల మధ్య ఇసుక రీచ్‌ల రేజింగ్ కాంట్రాక్టర్లు చిచ్చు పెడుతున్నారని సమాచారం.

2వ పేజీలో...



- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఆగష్టు16 నుండి 24 వరకు అద్భుత రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో బ్రైడల్ జ్యూవెలరీ షో



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు . ఈ బ్రైడల్ జ్యువెలరీ షో ఆగష్టు 16 నుండి 24 వరకు కొనసాగుతుంది.ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ( షో ది వే ) ఈ ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు , విభిన్న సంస్కృతులు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి .

2వ పేజీలో...




- అశ్వారావుపేటలో పెరుగుతున్న హెూటల్లు, రెస్టారెంట్లు
- కల్తీ ఆహారం అనుమానాలు.. వినియోగదారుల ఆరోగ్యంపై ముప్పు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు శూన్యం

## నియంత్రణ లేని హెూటల్లు... నిఘా లేని అధికారులు

2లో

అశ్వారావుపేట,ఆర్‌సి సూర్య(మేజర్ న్యూస్) - ప్రస్తుతం ఉన్న బిజీ జీవితంలో అన్నీ ఇంటి దగ్గరే చేసుకుని తినలేని పరిస్థితి. తినాలనుకునే రెండు మూడు రకాల వంటకాలను ఇంట్లో తయారు చేయడం కష్టతరం కావడంతో ప్రజలు రెస్టారెంట్లు, హెూటళ్ల మీద ఆధారపడుతున్నారు.అయితే కొన్ని హెూటల్లు, రెస్టారెంట్లు సూచి శుభ్రత పాటించకుండా జేబులు ఖాళీ చేయడమే కాకుండా వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.అశ్వారావుపేట పట్టణంలో హెూటల్లు, రెస్టారెంట్లు పుట్టగొడుగుల్లా పెరుగుతున్నా వాటిపై నియంత్రణ చర్యలు మాత్రం కనిపించడం లేదు.




## ప్రభుత్వ పెద్దలారా... మాపై "కారుణ్యం" చూపండి!

- కలెక్టర్ ఉత్తర్వులు సైతం బేకాతర్ చేసిన అధికారులు
- క్రమబద్ధీకరించకుండా కాలయాన
- తమ గోస వినే నాథుడే లేడా అంటున్న కారుణ్య ఉద్యోగులు

ఖమ్మం (తల్లాడ)సూర్య మేజర్ న్యూస్ : దేవుడు వరం ఇచ్చిన పూజారి కరుణించలేదు అన్న చందంగా ఉంది ఖమ్మం జిల్లాలోని కొంతమంది కారుణ్య ఉద్యోగస్తుల పరిస్థితి.కారుణ్య నియామకాలు అంటేనే ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగం చేస్తూ మరణించిన, గడిచిన ఏడు సంవత్సరాల పైగా కనిపించకుండా పోయిన లేక అనారోగ్య సమస్య వల్ల ఉద్యోగం చేయలేని ఆసక్తత ఏర్పడిన, ఆ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం,వారిని సామాజికంగా ఆదుకోవడం కోసం ఆ కుటుంబంలోని అర్హులైన సభ్యులకు ప్రత్యేక నిబంధనలతో కూడిన నియామకమే కారణ్య నియామకం.అటువంటి ఘటనలలో తోటి సహచరుల కుటుంబాల నియామకాల్లో పై అధికారులు ఉదాసీనత ప్రవర్తించడం అనేది సహజ లక్షణం.

2లో

సూర్య
www.suryaa.com
సోమవారం 18, ఆగస్టు, 2025

# నవ్విపోదురుగాక.. మాకేంటి

మొదటి పేజీ తరువాయి

ఈ కారణంగానే ఒకే లక్ష్యంతో పనిచేస్తున్న సంఘాల మధ్య విభేదాలు పొడచూపుతున్నాయి. మండల పరిధిలోని కొయ్యూరు గ్రామపంచాయతీలో కొయ్యూరు, చీమలపాడు గ్రామాల గిరిజన మహిళా సొసైటీలకు కేటాయించిన రెండు ఇసుక రీచ్‌లలో ఆది నుండి వివాదాలే జరుగుతున్నాయి.ఈ రీచ్ ల నిర్వహణలో బోరా పెద్దిరెడ్డి అనే గిరిజనేతరుడు జోక్యం చేసుకుని గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నాడని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పత్రికా ప్రకటన ఇవ్వగా దీనికి కౌంటర్‌గా మరుసటి రోజు గిరిజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు దుబ్బ రాజు పాయం సత్యనారాయణ సంఘం పేరుతో సెటిల్మెంట్ లకు పాల్పడుతున్నాడని, తమపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలంటూ ప్రకటన ఇచ్చారు.ఈ ఆరోపణలు పత్రికల్లో ప్రచురితం కాగానే ఈసారి జిఎస్పి నాయకులు బోరా పెద్దిరెడ్డి విషయాన్ని ఆదివాసీ నాయకుడు దుబ్బ రాజు వైపు యూ టర్న్ తిప్పి ఆయన ఇంటి స్థలాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని పేద గిరిజనులను మోసం చేస్తున్నాడని,కేసుల పేరుతో సెటిల్మెంట్లకు పాల్పడుతున్నాడని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలంటూ ప్రెస్ నోట్ ఇచ్చారు.ఈ ప్రకటనలు, పత్రికల్లో వార్తలు చూస్తున్న ఆదివాసీ ప్రజానీకం నిర్ఘాంత పోతున్నారు. జాతి శ్రేయస్సు కోసం పోరాడుతామని సంఘాలు ఏర్పాటు చేసుకున్న నాయకులు ఒకరి తప్పులను మరొకరు బయటపెడుతుండడంతో స్వలాభం చూసుకోకుండా నిజాయితీగా తమ కోసం పోరాడే నాయకులే లేరా అంటూ ప్రశ్నిస్తున్నారు.

**పోరాటాలు నీరుగారుతున్నాయెందుకు..?**

షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీల హక్కులను పరిరక్షించాలని, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలంటూ సంఘాలు వేరైనా ఒకే లక్ష్యంతో పనిచేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు కడుతున్న భవంతుల గురించి, సాగు చేస్తున్న వ్యవసాయ భూముల గురించి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతంగా పోరాడతామని చెబుతూ అదే విషయాన్ని పత్రికలకు ప్రకటనలు ఇస్తుండడం పాఠకులకు విదితమే. అయితే ఈ ప్రకటనలు, ఫిర్యాదులు ఏ చర్యలు లేకుండానే కనుమరుగవుతున్నాయి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలన్న నాయకులే మూడు నాలుగు రోజుల తర్వాత ఆ విషయాలను పట్టించుకోకపోవడం గమనార్హం. మరికొందరు నాయకులు మరొక అడుగు ముందుకు వేసి గిరిజనేతరుల పై ఎల్ టి ఆర్ చట్టాన్ని ప్రయోగిస్తున్నారు. ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసి ఆ తర్వాత సెటిల్మెంట్ చేసుకుంటున్నారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. అయితే ఫిర్యాదులు, ప్రకటనలు, కేసులు కొద్ది రోజుల తర్వాత పట్టించుకోకపోవడంలో లోగుట్టు పెరుమాళ్ళకెరుక అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చట్టాల ఉల్లంఘన గురించి సంఘాల నాయకులు మూడు నాలుగు రోజులు ప్రకటనలు ఇచ్చి తర్వాత ఆ విషయమే తమకు గుర్తులేదు అన్నట్టుగా మరొక విషయంలో ఫిర్యాదులు చేస్తున్నారు. ఇదంతా ఎవరి స్వలాభం కోసం అని ఆదివాసీ ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. నిజంగా జాతికి మేలు చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఏజెన్సీ ప్రాంతంలో అణగదొక్కబడుతున్న గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేసేందుకు నిస్వార్థంగా ఉద్యమించాలని, షెడ్యూల్ ప్రాంతంలో అతి ముఖ్యమైన పీసా గ్రామ సభలను ఖచ్చితంగా జరిగేలా చూడాలని, బినామీలుగా మారకుండా హక్కుల కోసం పోరాడాలని ఆదివాసీలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పెద్దలారా...


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

FINANCE (HRM-I) DEPARTMENT

G.O.Ms.No.79

ORDER:

G.O.Ms.No.79, Finance (HRM-I) Department, dt.20.07.2023

| Sl. No. | Name of the District | Number of Office Subordinate posts upgraded as Junior Assistant |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1 | Adilabad | 34 |
| 2 | Komaram Bheem Asifabad | 54 |
| 3 | Mancherial | 45 |
| 4 | Nirmal | 33 |

మొదటి పేజీ తరువాయి

కానీ ఖమ్మం జిల్లాలోని కొంతమంది కారుణ్య ఉద్యోగస్తుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో నాటి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసిన నేటి వరకు జిల్లా అధికారులు కనీసం వారిపై కారుణ్యం చూపకు పోవడం విడ్డూరంగా ఉంది.గత ప్రభుత్వం జారీ చేసిన జీ.వో ఎమ్.ఎస్.నెం"79 ద్వారా 2023 వ సంవత్సరం జూలై నెల 20వ తారీకున వివిధ రాష్ట్రంలోని వివిధ శాఖలలో 1266 మందికి ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ గా అప్గ్రేడ్ చేయమని ఉత్తర్వులు జారీ చేసింది.జిల్లాలో 32 మందిని అప్గ్రేడ్ చేస్తూ జూనియర్ అసిస్టెంట్ నియామకాలను ఖాళీ అయిన వెంటనే క్రమబద్ధీకరించమని నాటి కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశాలు జారీ చేశాడు.ఖాళీ అయిన స్థానాలలో కారుణ్య ఉద్యోగస్తుల క్రమబద్ధీకరించే అవకాశం జిల్లా అధికారులకు ఇవ్వడం జరిగింది.నేటి వరకు జిల్లా అధికారులు వారిని క్రమబద్ధీకరించకుండా జాప్యం చేస్తున్నారని కారుణ్య ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.దీంతో వారు ప్రభుత్వం నుంచి రావాల్సిన అనేక ప్రయోజనాలకు దూరం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో నాటి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన కనీసం జిల్లా అధికారులు పరిష్కరించకపోవడంపై తమ గోస వినే నాథుడే లేడా అని విచారం వ్యక్తం చేస్తున్నారు.కనీసం జిల్లా అధికారులు,ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా స్పందించి తమ తోటి సహచరులైన ఉద్యోగస్తుల కుటుంబాలలో నెలకొన్న సమస్యపై స్పందించి తమ కుటుంబాలపై కారుణ్యం చూపించి,సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు.

# నియంత్రణ లేని హెూటల్లు...

మొదటి పేజీ తరువాయి

వినియోగదారుడు ఇష్టంగా తినే ఆహారం నాణ్యత ఏ స్థాయిలో ఉందో, కల్తీ జరుగుతుందో లేదో చెప్పే ఫుడ్ సేఫ్టీ అధికారులు కనుమరుగయ్యారు.

**నిల్వ ఆహారం, నాణ్యతపై సందేహాలు:**

హెూటల్లలో నాన్‌వెజ్ వంటకాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచి తిరిగి వడ్డిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజా పదార్థాలు కాకుండా ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పాతవే వంటకాల్లో వాడుతున్నారా అన్న అనుమానం వినియోగదారుల్లో పెరుగుతోంది. పోటీ పోటీ వ్యాపారంలో తక్కువ కే బిర్యానీ అంటూ హెూటల్లు ఆకర్షిస్తున్నప్పటికీ, వాటిలో వాడుతున్న నూనె, మసాలా సామాగ్రి నాణ్యతపై ఎలాంటి పరిశీలన జరగడం లేదు.

**నిఘా లేకపోతే వినియోగదారులు ఆసుపత్రుల పాలే:**

చికెన్, ఫిష్ ఐటమ్స్‌కి విపరీతంగా కోటింగ్ చేయడం, కస్టమర్లను ఆకట్టుకునే కలర్స్ వాడటం, గడువు ముగిసిన పదార్థాలు వాడుతున్నారన్న అనుమానాలు వినిపిస్తున్నాయి. వీటిపై నిఘా పెట్టి ఆహార నాణ్యత తనిఖీ చేయాల్సిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ అధికారులదే. కానీ పట్టించుకునే నాథుడు లేకపోవడంతో పరిస్థితి మరింత విషమిస్తోంది. వినియోగదారుడికి కల్తీ లేని పరిశుభ్రమైన ఆహారం అందితే ఆనందమే. కానీ పోటీ పోటీలో తక్కువ ధరల పేరుతో కల్తీ ఆహారం పెరుగుతుంటే, ఫుడ్ సేఫ్టీ అధికారులు నిఘా ఉంచి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ఆసుపత్రులకే వినియోగదారులు క్యూ కట్టాల్సి వస్తుంది.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో బ్రైడల్ జ్యువెలరీ షో



మొదటి పేజీ తరువాయి

బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్‌అండ్ డైమండ్స్ ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను కూడా సగర్వంగా ఆవిష్కరించింది . ఏ రెండు రత్నాలు ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన , మహిళల వ్యక్తిత్వం , వారి అంతర్గత బలం స్వీయ వ్యక్తీకరణకు నిలుస్తుంది . వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును , వర్ణరంజితమైన శక్తివంతమైన రత్నాలను , 18 22 క్యారట్ల బంగారంతో ఎంతో శ్రద్ధగా 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు . ట్రెండీగా , బోల్డ్ సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్ , తేలికైన సిల్హౌట్లు ఈ సేకరణలో ఉన్నాయి . భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక , ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం , తమ ఆచార వ్యవహారాలతో ఒకరినొకరు గౌరవించుకోవడం , ఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్విగ్న క్షణాలు , ఎటు చూసినా జన సందోహంతో అదొక పెద్ద వేడుక . ఈ అసాధారణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్తూ... నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త ధోరణి నెలకొల్పింది . తన వివాహం తనకెప్పటికీ సుమధురమని భావించేలా షో ది వే సందేశంతో ముందుకు వచ్చింది . కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మలబార్ గోల్డ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్' వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి . ఈ "బ్రైడల్ జ్యువెలరీ సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి , రత్నాభరణాల అన్ కట్ ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతంవరకు తగ్గింపు 2025 సెప్టెంబర్ 07 వరకు మాత్రమే షరతులు వర్తిస్తాయి . మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా , తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టీ , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ వజ్రాభరణాల పై 100 శాతం విలువ లభిస్తుంది . బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు , బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది . విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ మలబార్ గోల్డ్‌అండ్ డైమండ్స్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ , నేడు 400కి పైగా షోరూములు , 14 హెూల్సెల్ యూనిట్లు , కార్యాలయాలు , డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం , ఆస్ట్రేలియా , కెనడా , యూకే , యూఎస్ఏ , మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది . ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది. డెలాయిట్ గ్లోబల్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ 19వ స్థానం కైవసం చేసుకుందని అన్నారు . ఈ కార్యక్రమంలో షోరూం హెడ్ విష్ణు , అసిస్టెంట్ షోరూం హెడ్ నిహాద్ , షోరూం మేనేజర్ కిషన్ రావు , సేల్స్ మేనేజర్స్ విష్ణు విజయ్ ఇన్ఫ్లుయెన్సర్స్ గౌతమి , అలేఖ్య కస్టమర్స్ అండ్ వెల్ విశేర్స్ తదితరులు పాల్గొన్నారు .

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి

గుండాల సీఐఎల్ రవీందర్




గుండాల,సూర్య (మేజర్ న్యూస్) - మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవ కమిటీలు విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని గుండాల సీఐఎల్ రవీందర్ అన్నారు.ఆదివారం గుండాల పోలీస్ స్టేషన్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవరసిద్ధి వినాయక చవితి నవరాత్రులు పూజలు జరిగే ముందు విగ్రహ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ వారు ఏర్పాటుచేసిన ఆన్లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై సైదా రాహుఫ్, ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

**ఏఎస్ఐ మంద వెంకటేశ్వర్లు**



**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్) –** సమాజంలో మారక ద్రవ్యాలు, గంజాయి ల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇల్లెందు ఏఎస్ఐ మంద వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి ఆదేశానుసారం ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్ అడ్డా, సింగరేణి గ్రౌండ్ వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల మూలంగా ఆరోగ్యాలు చెడిపోవడమే కాకుండా మనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు కూడా ఆగమవుతారన్నారు.గుట్కా,అంబర్ తమ వద్ద లేకపోయినప్పటికీ పక్క వ్యక్తుల దగ్గర అడిగి తీసుకోవడం కొందరికి అలవాటు అయిపోయిందని, కాబట్టి ఇప్పటికైనా అలాంటి అలవాట్లకు స్వస్తి పలకాలని కోరారు.అంబర్,గుట్కాల మూలంగా అనేకమంది క్యాన్సర్ వ్యాధినబడి చనిపోయారని, గంజాయి మూలంగా యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని, కాబట్టిఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొనవలసిన అవసరం ఉందని ఏఎస్ఐ అన్నారు. మారకద్రవ్యాలు,గుట్కా, అంబర్ అలవాటు ఉన్న ప్రతి వ్యక్తి క్రమంగా తగ్గించుకోవడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.

# ఇంటి పైకప్పుకులి భవన నిర్మాణ కార్మికుడు మృతి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలంలోని కోటాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఈసాల. ప్రభాకర్(45) సుజాతనగర్ మండలంలోని అంజనాపురం గ్రామంలో ఇంటిపై కప్పు కూలి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. కోటాల గ్రామంలో మృతదేహాన్ని ఐఎఫ్‌టియు నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు ఏరియా కార్యదర్శి డి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.ప్రభాకర్ కుటుంబానికి,రావలసిన బెనిఫిట్స్‌ను సంబంధిత అధికారులు తక్షణమే అందించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు విధిగా లేబర్ కార్డును నమోదు చేయించుకోవాలని ,దాని ద్వారా ప్రమాదాలకు గురైనప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన,సంక్షేమబోర్డు ద్వారా వచ్చే బెనిఫిట్స్, లబ్ది పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభాకర్ మృతి యూనియన్ కు ,వారి కుటుంబానికి తీవ్రమైన లోటని అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ,సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి కానుగుల వెంకన్న, నాయకులు మెందు వినోదు, ఊకే ప్రసాద్, ఎర్రయ్య, జక్కుల వెంకన్న, దేగటి క్రాంతి కుమార్ ,ఈసం వెంకన్న ,అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా నాయకులు భుక్యా. హర్యా ,గుగులోతు రామచందర్, కోటల్ల దొర, పటేల్ ,యదల్ల పల్లి రామకృష్ణ,ఈసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు చల్లగా ఉండాలి – బండారి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** శ్రావణమాసం బోనాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ పోషమ్మ తల్లి అమ్మవారిని బండారి కుటుంబ సభ్యులు దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిపించాలని, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలు కలిగించాలని ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య శ్రావణమాసం బోనాలు ఘనంగా జరుపుకోవాలని బండారి కోరుకున్నారు.పోషమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరికి తల్లి చల్లని దీవెనలు లభించాలని, కొత్తగూడెం నియోజకవర్గము అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బండారి పోషమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, రజనీకాంత్, శివ, రాజు, శశి, రూప, సౌజన్య, జయశ్రీ తదితరులు పాల్గొని అమ్మ వారికిబోనంతో నైవేద్యం సమర్పించారు.

# అహలే సున్నత్ జమాత్ (ఏ.యస్.జే.) నూతన కార్యవర్గం ఎన్నిక

**చైర్మన్‌గా యం.ఏ.రజాక్**

**జిల్లా అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ కరీం ఎన్నిక..**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** అహలే సున్నత్వల్ జామాత్ (ఏ.యస్.జే.)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని జిల్లా కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన చైర్మన్ గా యం.ఏ.రజాక్, జిల్లా అధ్యక్షుడు గా షేక్ అబ్దుల్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ హుస్సేన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ యూసఫ్, షేక్ అన్వర్ పాషా, మహమ్మద్ యాఖుబ్, కోశాధికారిగా సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మహమ్మద్ షమీ, జిల్లా అధికార ప్రతినిధిగా అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడుగా మహమ్మద్ దావూద్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షఫి, మహమ్మద్ అస్లాం, చుంచుపల్లి మండల అధ్యక్షుడుగా మహమ్మద్ షకీల్, జిల్లా కమిటీ సభ్యులు గా మహమ్మద్ అక్తర్ పాషా,షేక్ నయీమ్ ఖీస్త్రీ, సెక్రటరీ జనరల్‌గా మహమ్మద్ మహబూబ్ ఖాద్రీ, మహమ్మద్ అలీం ఉద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఒక ఏడాది పాటు పదవి బాధ్యతల్లో ఉంటుందని ఏ.యస్.జే. చైర్మన్ యం.ఏ.రజాక్ తెలిపారు.జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సమాజం అభ్యున్నతికి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఏ.యస్.జే. పని చేస్తుందని రజాక్ తెలియచేశారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖి



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి ఇల్లందు ఏరియా జియం వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు ఆదివారం జియం కార్యాలయంలో ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ఓటూ జియం రామస్వామి, కేటీసి ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావులు మాట్లాడుతూ ఇల్లందు గెస్ట్ ఆఫీస్, కేటీసి నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబసభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, కేటీసి సంక్షేమ అధికారి అశోక్, క్లర్క్ అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని 6వ వార్డు నివాసి ఆటోడ్రైవర్ కంకటి సారయ్య, సత్యవతి దంపతుల కుమారుడు ఓం ప్రకాష్, ఉమామహేశ్వరిల వివాహ వేడుకకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మాజీ కౌన్సిలర్ యలమందల వీణ గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 6వార్డు మాజీ కౌన్సిలర్ లలితశారద, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, నాయకులు లాల్సింగ్, సోషల్ మీడియా, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, ఎస్కె చాంద్ పాషా, వార రమేష్, బజారు సత్యనారాయణ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మడత



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** చేవెళ్ల జిల్లా మొయినాబాద్లో బుర్రా సత్యనారాయణ గౌడ్–స్వరూపారాణి ల కుమారుడు సంతోష్ గౌడ్–నవ్యల వివాహ వేడుక జీపీఆర్ ఫాంహౌస్ కన్వెన్షన్లో ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో మడత వెంకట్ గౌడ్ కాసేపు సంభాషించారు. ఈ కార్యక్రమంలో మడత కుటుంబసభ్యులు, పలువురు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన తాటి వెంకటేశ్వర్లు..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–** అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన బత్తిని శ్రీనివాసరావు జ్యోతి దంపతుల కనిష్ట కుమారుడు రామకృష్ణ వివాహ వేడుక చంద్రుగొండ మండలం, దామర్లచర్ల ఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగింది.ఆ వివాహ వేడుకల్లో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నవ వధూవరులకు నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఆయన వెంట తాటి యూత్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## జాలె రామకృష్ణారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు..



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలే రామకృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో ఆయనను ఆదివారం మాజీ శాసనసభ్యులు , టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** జిల్లా డిఆర్డిఏ పిడి నల్ల పోతుల రవి కుమారుడి రిసెప్షన్ వేడుక కార్యక్రమం సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ క్రమంలోనే వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి తోపాటు మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు, రిటైర్డ్ టీచర్ బజ్జురి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి రద్దు




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)–** ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి రానున్నందున జిల్లా అధికారులందరూ అట్టి కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు పరిచినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కావున ప్రజలెవరూ ఐడి ఓసి కార్యాలయమునకు రావద్దు అని కోరారు.

## పోలగాని వారి నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం పలు శుభకార్యలలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల వివాహం జరిగిన పొలగాని వారి నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ దిశలోనే అదే గ్రామంలో జరిగిన కనపర్తి వారి అన్నప్రసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పెంటు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో 800 మెగా వాట్ల ప్లాంట్ కోసం ఎమ్మెల్యే కూనంనేని తీవ్ర కృషి






సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్రంగా కృషి చేస్తున్నారని తప్పకుండా పాల్వంచలో పవర్ ప్లాంట్ సాధిస్తామని సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా అన్నారు. ఇటీవల సిపిఐ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా 3వ సారి సాబీర్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పాల్వంచ పట్టణంలోని షాన్‌బాగ్ ఫంక్షన్ హాల్‌లో పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లను కలుపుతూ ఒక నగరంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే కూనంనేని కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో పాల్వంచలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు కూడా చేసి తీరుతామన్నారు. 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కూనంనేని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. పని అయ్యేదాకా ముందుగానే చెప్పుకునే అలవాటు తమకు లేదని, పాల్వంచలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ కచ్చితంగా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.ఏ. రెహమాన్, ఉపాధ్యక్షులు ఎస్.కే. ఖాసిం, ఎం.యూసుఫ్, జనరల్ సెక్రటరీ ఎస్.కే. ఖాజామీయా, ముఖ్య సలహాదారుడు సయ్యద్ రషీద్, కమిటీ ట్రెజరర్ ఎం. గౌసుద్దీన్, అడ్వైజర్ ఎండీ.ఖుర్షీద్, జాయింట్ సెక్రటరీ గౌస్ పాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎస్.కే.ఖజా,ఎండీ .అహ్మద్ జానీ, అడ్వైజర్ ఎస్.కే. జానీ మియా, కమిటీ సభ్యులు ఎస్.కే.ఇస్మాయిల్, ఖాజా మియా, ఖలీలుల్ల, పాషావలి, సిపిఐ పార్టీ పాల్వంచ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయి బాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విసంసెట్టి పూర్ణ చంద్రరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో బాబుక్యాంపు సిపిఐ పార్టీ ఆఫీస్ (రజబ్ అలీ భవన్) లో తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ సహాయ కార్యదర్శి హనుమంత్ రాజ్ ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. 12 మంది సభ్యులతో కూడిన కమిటీలో అధ్యక్షులుగా వాసిరెడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శిగా పి. చైతన్య, ట్రెజరర్‌గా విజయ కుమార్‌ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట శంకరయ్య, రిటర్నింగ్ ఆఫీసర్ లాయర్ లక్కినేని దుర్గారావు, అడ్హాక్ కమిటీ ఛైర్మెన్ కృష్ణమూర్తి, కన్వీనర్ ఎం.సుధాకర్, కమిటీ మెంబెర్స్ శివగణేష్,స్వాతిముత్యం, ఉమా రాణి, సీనియర్ పీడీలు బట్టు ప్రేమ్ కుమార్, స్టెల్లా, వేణుగోపాల్,జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఎండీ. బాబ్జి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షాలతో పత్తి పంటకు తీరని నష్టం



**టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–** కురుస్తున్న వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిలిందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టేకులపల్లి మండలంలోని గోలియాతండ గ్రామపంచాయతీ పరిధిలో రెవెన్యూ, పోడు భూములలో వేసిన ప్రత్తి చేనులల్లో ,అకాల వర్షానికి వచ్చిన వరదలవలన ,ప్రత్తి పంట కు నష్టంవాటినట్లు రైతులు తెలిపారు. నష్టపోయిన రైతులు. ఇస్లావత్ బాలోజీ, సక్కు, ఇస్లావత్ లాల్సింగ్, బోడి, గుగులోత్ శ్రీను, శాంత, ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ , నవీన్, బాలోజీ,మంగతియ, సక్కు, సురేష్ కుమార్, సాయి తదితరులు తెలిపారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కమ్యూనిస్టు యోధుడు బొల్లోజు అయోధ్యకు మంత్రి పొంగులేటి నివాళి





**మణుగూరు, సూర్య(మేజర్ న్యూస్)–** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అయోధ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. “ప్రజా హక్కుల కోసం ఎప్పుడూ అణగారని ధైర్యం చూపిన కమ్యూనిస్టు యోధుడు అయోధ్య. ఆయన పేరు వామపక్ష ఉద్యమ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు” అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా కుటుంబాన్ని పరామర్శించారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## చెక్కా వారి కల్యాణ తాంబూలం కార్యకమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ ధారా దంపతులు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** పట్టణంలోని చెక్కా రాంబాబు నాగమణి దంపతుల కుమార్తె గాయత్రి కళ్యాణ తాంబూలం వేడుక కార్యక్రమం అర్బన్ కాలనీలోని వారి నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు భానుమతి దంపతులు వేడుకలో పాల్గొని గాయత్రి లక్ష్మీ ప్రసన్న కుమార్ లకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో మేనత్త మేనమామలు గుర్రం నాగబాబు కళ్యాణి దంపతులు ప్రధాన బాధ్యతలు వహించారు.

# ముదిరాజ్ కుటుంబాల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి జాతర



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతరను ఆదివారం ముదిరాజ్ కులస్తులు సుమారుగా 200 మందితో డిజె సౌండ్ , మేళతలలతో , చిన్నా , పెద్ద , అనే తారతమ్యం లేకుండా నృత్యాలు చేసుకుంటూ ప్రకాష్ నగర్ బ్రిడ్జి ప్రాంతంలో ఉన్న గంగమ్మ తల్లి కి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

గత 4 సం నుండి పోరాడుతున్న ప్రకాష్ ముదిరాజ్ మహిళా మత్స పారిశ్రామిక సంఘం ప్రకాష్ నగర్ 28 & 29 డివిజన్లు, ఖమ్మం, (రి.నెం N-283) సభ్యత్వాలు రావడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేసుకుంటూ 88 మంది మహిళా సభ్యులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు . ఈ సభ్యత్వం ద్వారా ప్రభుత్వ రుణాలకు , సంఘ సభ్యుల ఉపాధి కొరకు , జీవన విధానం లో మార్పు రావాలి అని , ప్రకాష్ నగర్ లో ఉన్న ముదిరాజ్ బంధువులను 28.29 డివిజన్ల అందరూ కలకలుపుకొని ఘనంగా బోనాల పండగ ను ఏర్పాటు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రకాష్ నగర్ 28 & 29 డివిజన్లు అధ్యక్షురాలు పోతుల హైమావతి , ఉపాధ్యక్షురాలు శీలం విజయలక్ష్మి , సెక్రటరీ గుండెబో యిన హైమావతి , అద్యక్షుడు చెన్నబోయిన వెంకటేశ్వర్లు , ఉప అధ్యక్షుడు పోతుల నరసింహారావు , సెక్రటరి ఆముదాల లక్ష్మణ్ , కమిటీ నెంబర్స్ దుస్స శ్రీను , బండి కనకయ్య , గుండెబోయిన నరేష్ , నక్క లింగయ్య , గణవరపు వెంకన్న , రావుల శ్రీను , నార్ల నాగేశ్వరరావు మరియు ముదిరాజ్ కుల పెద్దలు పాల్గొన్నారు .

## మంత్రి పొంగులేటి ఆదేశాలతో మందిరం పై విద్యుత్ తీగలు మార్పు

**-రాష్ట్ర మంత్రి కి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేసిన**

**-సంఘ కాపరి.సుదర్శన్ రావు, నాయకులు.బి.నాగరాజు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని కొరట్లగూడెం గ్రామంలో ఇమ్మానియేల్ ప్రార్థన మందిరం పై కరెంటు తీగలు ఉండగా మంత్రి దృష్టికి పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగ రాజు ,పాస్టర్.ఏ. సుదర్శన్ రావు, సంఘ సభ్యులు తీసుకెళ్లగా వెంటనే కరెంటు తీగల లైను మార్చడం జరిగింది.ఎన్నో సంవత్సరాల నుండి ఉన్న సమస్యను వెంటనే తీర్చినందుకు చర్చి సంఘ సభ్యులు సంతోషించారు.ఈ సందర్భంగా లోకల్ నాయకులు బచ్చలకూరి నాగరాజు,పాస్టర్,సంఘ సభ్యులు మంత్రి పొంగులేటికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, స్థానిక విద్యుత్తు లైన్మెన్ పృధ్విరాజ్,లాల్ బాషా, స్థానిక సంఘ కాపరి పాస్టర్ ఏ సుదర్శన్ రావు,ఆనంద, జాషువా,నిర్మల, కుటుంబరావు,ఆగస్టీన్, సుజాత,ఉపేందర్, అమిస్టాన్,రాజేశ్వరి మైసయ్య,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో బోనమెత్తిన పల్లెలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం బోనమెత్తారు.మండల కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు.పెద్దమ్మ తల్లి,పాండవుల మరియు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు.అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. మండలం లోని రాజేశ్వరపురం,నాచేపల్లి, నేలకొండపల్లి,పైనంపల్లి, బోదుల బండ తదితర గ్రామాలలో బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. బంధువులు,కుటుంబ సభ్యులతో ప్రతీ గ్రామంలో జనసందోహంతో జాతరను తలపించే విధంగా బోనాల పండుగ ను చేశారు.

## ప్రతీ పంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే

**-ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ విజయం సాధించాలి**

**-మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




ప్రతీ పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు.మండలం లోని మంగాపురంతండా లో వివిధ పార్టీల నుంచి పలు కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ విజయం సాధించాలని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. అభివృద్ధి ని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ మండలం తిరుగులేని శక్తి గా నిలిచిందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు రాష్ట్రంలోనే పాలేరు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పధకాలను క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు.పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలాజీ,సీట్యా, గాబ్రియ, తేజవత్ కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు, బచ్చలకూరి నాగరాజు,కడియాల నరేష్, గూండా బ్రహ్మం,చిన్నంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం కార్పొరేషన్, బోనకల్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. ఖమ్మం లెనిన్‌నగర్‌కు చెందిన బొడ్లపాటి నాగేశ్వరరావు-కరుణ దంపతుల కుమారుడు సాయి చరణ్ వివాహం, హైదరాబాద్ వాస్తవ్యులు దాములూరి కృష్ణారావు-నాగేంద్రమణి దంపతుల కుమార్తె వైష్ణవితో వైభవంగా జరిగింది.



ఈ సందర్భంగా నామ నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పిల్లల పాపలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, మారెడ్డి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.


## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం కార్పొరేషన్, శ్రీ సత్య సాయి నగర్ వాస్తవ్యులు డాక్టర్ కుసుమరాజు రవి కుమార్, మాలతి దంపతుల నూతన గృహ ప్రవేశం వేడుక తో పాటుగా వారి కుమార్తెలు శ్రీ లక్ష్మీ సాయి ప్రణీత, శ్రీ కృతి ఓణీల అలంకరణ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై దంపతులకు అభినందనలు తెలిపి నూతన గృహ ప్రవేశం చేసుకున్న రవి కుమార్, మాలతి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. వారి కుమార్తెల శ్రీ లక్ష్మీ సాయి ప్రణీత, శ్రీ కృతి లకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుడు వీరంగం


**-ట్రాఫిక్ ని అడ్డుకుని హల్చల్**
**- లారీ కిందకు దూరిన యువకుడు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై మద్యం మత్తులో యువకుడు వీరంగం సృష్టించాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చత్రపతి శివాజీ (జంగాల) కాలనీకి చెందిన ఓ యువకుడు మద్యం సేవించి పోలీస్ స్టేషన్ బైక్ పై వచ్చి పోలీస్ స్టేషన్ లోని పోలీస్ స్టేషన్ కి వచ్చిన కారణం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతూ ఏఎస్ఐ సత్యనారాయణ తో వాగ్వాదానికి దిగి దురుసుగా ప్రవర్తించాడు. తన సెల్ ఫోన్ ని ఏఎస్ఐ మీద విసిరి బెంచ్ పై ఉన్న అద్దాన్ని దౌర్జన్యంగా పగలగొట్టాడు. బెంచ్ పై ఉన్న వస్తువులను చిందర వందర చేశాడు. అనంతరం పోలీస్ స్టేషన్ నుండి రోడ్డుపైకి వచ్చి లారిని అడ్డగించి లారీ కిందకు దూరి వీరంగం సృష్టించి హడలెత్తించాడు. యువకుడి వీరంగంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. లారీ కిందకు దూరిన యువకుడిని స్థానికులు సహాయంతో పోలీసులు అరగంటసేపు యువకుడిని అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. అదే సమయంలో పోలీసులు కళ్ళు కప్పి ఆ యువకుడుని తప్పించుకొని అక్కడి నుండి పరారయ్యాడు. వీరంగం సృష్టించిన మందు బాబు పై వియం బంజర్ పోలీసులు కేసు నమోదు చేసారు. పరారైన నిందుతుడి కోసం గాలిస్తున్నారు.

# ప్రజల హృదయాల్లో చేరగని ముద్ర వేసుకున్న వంగవీటి రంగా

**-బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగ**
**-జనసంద్రంగా మారిన రామచంద్రపురం**




**తల్లాడ సూర్య మేజర్ న్యూస్: -**

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో సోదా నరసింహారావు ఏర్పాటు చేసిన స్వర్గీయ వంగవీటి రంగ విగ్రహావిష్కరణ కార్యక్రమం కన్నుల పండగ జరిగింది.ఈ విగ్రహాసన కార్యక్రమంలో రంగా వారసుడు వంగవీటి రాధా, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దాయానంద్ పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు.తొలుత వంగవీటి రాధాకు కల్లూరు నుండి మున్నూరు కాపు సోదరులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీతో రామచంద్రపురం తీసుకొని వచ్చారు.రంగా విగ్రహం ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమంలో వంగవీటి రాధా మాట్లాడుతూ జిల్లాకు సరిహద్దులు ఉంటాయి రాష్ట్రానికి సరిహద్దులు ఉంటాయి కానీ అభిమానానికి సరిహద్దులేదు అని చాటిచెప్పిన రంగ అభిమానం.రంగ ఒక కులం నాయకుడు కాదు పేద బడుగు బలహీ న వర్గాలకు ఒక అండ, అలాంటి నాయకుడు నేటికీ ప్రజల హృదయాలలో జరిగిన ముద్ర వేసుకున్నాడు అంటే ప్రజల కోసం ఎంత చేసి ఉంటాడో ఆలోచించాలి అని అన్నారు. ఎమ్మెల్యే మట్టా దయానంద్ రాగమయి మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా అంటే బడుగు బలహీన వర్గాలకు నిజమైన ఆశాజ్యోతి పేదలకు పెన్నిధి సమస్యలన్నీ వారి సమస్యల పట్ల పోరాడిన నాయుకుడు,ఆయన రాజకీయ రంగంలో ఒక విప్లవం తీసుకొచ్చి మంచి ఎమ్మెల్యేగా పేరు పొందిన్నారు.తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న రాధా మరెన్నో ఉన్నత పదవులు ఆశించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

---

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాను సారం 58 వ డివిజన్ బిసి కాలనీ, దొరన్న కాలనీ మరియు రమణ గుట్ట ప్రాంతాల నందు 61 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ నగర మేయర్ పునుకొల్లు నీరజ వ్యవసాయ శాఖ మంత్రి తనయులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, తోటకూరి శివయ్య స్థానిక నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కుంచెం కుమార్, బేబీ తదితరులు పాల్గొన్నారు..

# ఈనాటి ఈ బంధం... ఆనాటి అనుబంధం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కాలం మారినా... వయసులు పెరిగినా... స్నేహబంధం మాత్రం అలానే నిలుస్తుంది. ఆదివారం ఖమ్మం నగరంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఆ నిజానికి సాక్ష్యమైంది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన స్నేహితుడి కుమారుడి వివాహానికి హాజరయ్యారు. ఈ వేడుకలో తన చిన్ననాటి స్నేహితులు, విద్యార్థి దశలో కలసి చదువుకున్న మిత్రులను మళ్లీ కలుసుకోవడం ఆ వేదికను మరింత ఆప్యాయతతో నింపింది.



# డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి.. అన్నారపు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



డెంగ్యూ జ్వరాలతో చనిపోతున్నా కానీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని సిపిఎం పార్టీ మండల నాయకులు, రజక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన తద్దె నాగమణి కుమార్తె స్వాతి (18) గత ఆరు రోజుల క్రితం నుండి జ్వరంతో బాధపడుతుండగా ఖమ్మం లో గల ఓ ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లి వైద్యం చేయించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కి వెళ్లాలని సూచించడంతో స్వాతి నీ హైదరాబాద్ కి తరలించారు.అన్ని పరీక్షలు చేసిన వైద్యులు డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని సంబంధిత వైద్యం అందించినారని కుటుంబ సభ్యులు తెలిపారు.పరిస్థితి విషమించడంతో ఆమె శనివారం సాయంత్రం మృతి చెందింది.ఈ సంఘటనపై సిపిఎం పార్టీ తో పాటు పలు రాజకీయ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమం చేయటం లేదని డ్రైనేజీలు శుభ్రంగా లేక కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి దోమల సంతతి పెరుగు తుందని, కనీసం బ్లీచింగ్ కూడా చేయటం లేదని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు. ఇటీవల తనికెళ్ళ గ్రామానికి చెందిన కూచిపూడి హరిత కూడా డెంగ్యూ లక్షణాలతో మృతి చెందిందని ఆరోపణలు లేకపోలేదు. ఆరోగ్యశాఖ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలను రక్షించాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలో చిలకల రాములు - సీతారామమ్మ కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలను బహుకరించి అక్షింతలు వేసి ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.దేవుడు నూతన వధూవరులను చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడాలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు,మామిడి వెంకన్న,గూండా బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు బొల్లోజు అయోధ్యకు మంత్రి పొంగులేటి నివాళి

**మణుగూరు: సూర్య మేజర్ న్యూస్:**




ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అయోధ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.“ప్రజా హక్కుల కోసం ఎప్పుడూ అణగారని ధైర్యం చూపిన కమ్యూనిస్టు యోధుడు అయోధ్య. ఆయన పేరు వామపక్ష ఉద్యమ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు” అని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా కుటుంబాన్ని పరామర్శించారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# నిరంతర వైద్యసేవలో వైరా బోడేపూడి వైద్య శిబిరం

**-122 నెలలుగా బోడేపూడి వైద్య శిబిరం నిర్వహణ**
**-వర్షాకాలంలో బీపీ, షుగర్ పేషెంట్లు జాగ్రత్తగా ఉండాలి**
**-సీజనల్ వ్యాదులు ప్రబలకుండాజాగ్రత్తలు తీసుకోవాలి**
**-ప్రముఖవైద్యులుచీకటిభారవి,పిల్లలమర్రి సుబ్బారావు**



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
నిరంతర వైద్య సేవతో వైరా బోడేపూడి వైద్య శిబిరం పేద, మధ్య తరగతి ప్రజలకు విశిష్ట వైద్య సేవలు అందిస్తూ రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు అందుకుంటుంది. బోడేపూడి కళానిలయం ఆద్వర్యంలో గత పది సంవత్సరాల క్రితం నుంచి క్రమం తప్పకుండా ప్రతి నెల మూడవ ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయం బోడేపూడి వేంకటేశ్వరరావు భవనం నందు బోడేపూడి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. సిపిఐ(ఎం) పార్టీ బోడేపూడి వైద్య శిబిరం ద్వారా గత 10 సంవత్సరాల క్రితం నుంచి షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. నెల రోజులకు సరిపడా మందులను కేవలం100 రూపాయలకే అందిస్తున్నారు. ఆదివారం 122వ నెల విజయవంతంగా వైద్య సేవలు అందించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, గుర్రం రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 122 నెలలుగా డాక్టర్ల బృందం ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య శిబిరానికి హాజరు కావడం, వాలంటీర్లు ఉదయం 6 గంటల నుండి నిబద్ధతతో పని చేయటం వలన బోడేపూడి వైద్య శిబిరం విజయవంతంగా ముందుకు సాగుతూ వేలాది మంది పేద, మద్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి రోజూ వ్యాయామం చేయాలని, సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రమైన మంచి నీరు త్రాగాలని సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరచూ చేయించుకోవాలని సలహా ఇచ్చారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదీతర సీజన్ వ్యాదులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బీపి, సుగర్, గుండె తదితర అనారోగ్య లక్షణాలు ఉన్నవారు జాగర్తగా ఉండాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధిక వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో వాగులు, ఏరులు పొంగుతున్నాయని, వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, బోడేపూడి వైద్య శిబిరం బాధ్యులు సుంకర సుధాకర్, వాలంటీర్లు చింతనిప్పు చలపతిరావు, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహనరావు, మోదుగు నాగరాణి, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు, కంభంపాటి సత్యనారాయణ, మందడపు నాగేశ్వరావు, నూకల వెంకటేశ్వర్లు, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, సామినేని నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా కట్ట మైసమ్మ బోనాలు

**-స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ దేవతకు ఘనంగా బోనాలు చెల్లించడం ఆనవాయితీ.ఆదివారం అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి ఆధ్వర్యంలో బోనాలను ఘనంగా సమర్పించారు. దీనిలో భాగంగా స్విమ్మర్స్ సభ్యులందరూ కలిసి ఉదయం 5:30 గంటలకు మైసమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం విచ్చేసిన అతిధులందరికీ శ్రీనిధి డిగ్రీ కళాశాల వద్ద అల్పాహారం, విందుభోజనాలు. ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు చుక్కా రాంబాబు గండూరి రాంబాబు చల్లా సత్యనారాయణ రంగిశెట్టి శ్రీనివాసరావు జంగా శ్రీనివాస్ రెడ్డి శీలం శ్రీనివాస్ రెడ్డి ఉప్పెర సాంబశివారెడ్డి పాగి బాలస్వామి ఆవుల సంతోష్ కుమార్ అబ్దుల్ హనీఫ్ లింగంపల్లి అప్పారావు మాచర్ల శ్రీనివాసరావు వేమూరి సునీల్ కటికల సీతారాం రెడ్డి కటకం రాంబాబు బనిగండ్లపాటి మూర్తి ఊటుకూరు భాస్కరరావు సాదినేని సాంబశివరావు దుర్గాప్రసాద్ నీరుకొండ మురళి కొండూరు యలమందరావు వేమూరి రవీందర్ రెడ్డి కస్తాల సతీష్ మేకల ఉపేంద్ర సుకుర్ విశ్వనాధుల శ్రీనివాసచారి ఎల్వీ రెడ్డి సముద్రాల ఉపేంద్ర మస్తాన్ రెడ్డి దిలీప్ మూర్తి దాచేపల్లి రాము వందనపు శ్రీనివాసరావు బూస కోటేశ్వరరావు వట్టే సైదులు శాఖమూడి బ్రహ్మయ్య మహిళలు జంగా అరుణ పూజ శారద సరస్వతి కృష్ణవేణి లోహిత తనుజ కళ్యాణపు లక్ష్మి లాలిత్య కావేరి సాన్వి తదితరులు పాల్గొన్నారు

# కృష్ణుడి సన్నిధానం నుంచి కలియుగ దైవం సన్నిధికి పాదయాత్ర

**తల్లాడ సూర్య మెజర్ న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలంలోని నెమలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధి నుంచి కలియుగ దైవంగా భావించే వెంకటేశ్వర స్వామి సన్నిధి అయిన తిరుమల తిరుపతికి భక్తులు పాదయాత్రను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని మధిర మండలం జాలముడి గ్రామానికి చెందిన శీలం కృష్ణారెడ్డి, వైరా మండలం దాచపురానికి చెందిన ముక్కెర కృష్ణారెడ్డి,శీలం కృష్ణారెడ్డి,గూడూరు కృష్ణారెడ్డి, గరిడేపల్లి కృష్ణ,ముక్కెర మధుసూదన్ రెడ్డి తల్లాడ మండలం రంగాపురం గ్రామానికి చెందిన యారమల కృష్ణారెడ్డి, బయ్య వరకు బాలకృష్ణ, కోడూరు సత్యం,గుండ్ల నరేందర్,బాజోజు రామకృష్ణ,బుగ్గవరపు శ్రీరామూర్తి,గంపలగూడెం మండలం నెమలి నుండి గరిడేపల్లి నాగరాజు లు రెండు రాష్ట్రాల నుండి మొత్తం 13 మంది భక్తులు కృష్ణాష్టమి సందర్భంగా ముందుగా శ్రీ వేణుగోపాల స్వామి సన్నిధానం నందు తమ ప్రయత్నంలో ఎటువంటి అడ్డంకులు అవరోధాలు లేకుండా ముందుకు సాగేలా దీవించాలని ప్రార్థించి పూజా కార్యక్రమాలు నిర్వహించి కృష్ణుడి సన్నిధానం నుంచి కలియుగ దైవమైన తిరుపతికి పైనమయ్యారు.



# ఎర్రగడ్డ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాలు, డీజే చెప్పులు మధ్య అమ్మలకన్నా మాయమ్మ సల్లంగా సూడమ్మ అంటూ భక్తులు మ్రోకుతూ అమ్మవారిని,వర్షాలు కురవాలని పిల్లాపాపలు, పాడి, పంటలు బాగుండాలని వేడుకుంటు. బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంన్నారు, ఈ పండుగను ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా అధ్యక్షుడుగా

**-తెల్లగొర్ల లింగస్వామి ఏకగ్రీవ ఎన్నిక**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా అధ్యక్షుడు గా తెల్లగొర్ల లింగస్వామి ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు.మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటి సమావేశం లో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన లింగస్వామి అధ్యక్షుడు గా, ఉపాధ్యాక్షులు గా కొమ్ము రామ,తమ్మిశెట్టి మమత, నంద్యాల వీరభద్రం,కోయ వెంకటనారాయణ, కోటేశ్వరరావు,ప్రధాన కార్య దర్శిలు గా వడ్డె జగన్, బీ.బొందయ్య, పి.వెంకటేశ్వర్లు,తేజావత్ శివాజీ ,సహాయ కార్యదర్శులు గా షేక్ ప్రకృతి,వాసుదేవ్, తేజవాత్ బిక్షం, కార్యవర్గ సభ్యులు గా తేజావత్ బోడి,గోరంట్ల శ్రీను,మేకల వెంకటేశ్వర్లు, కె.వెంకటచారీ, తుమ్మలపల్లి అచ్చయ్య. గౌరవ సలహాదారులు గా కె.అంజయ్య. -సత్యనారాయణ,గౌరవ అధ్యక్షుడు గా చిలకబత్తిని వీరబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన నూతన కమిటి సమావేశంలో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు లక్ష్మణాచారి, లకీరమ్మ, సీతమ్మ,రామ్ లాల్,ఈశ్వరమ్మ,వడ్డె జగన్,సత్యం పాల్గొన్నారు.


# డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం......



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మంలోని ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల 1981-84 బిఏ (ఈ పిపి) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మాన్షన్ గ్రాండ్ హెూటల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అందరి ఫోటోలు, చిరునామా లు తో కూడిన పుస్తకాన్ని అవిష్కరించారు..70 యేండ్లు దాటిన చంద్రయ్య, రామారావు లను సన్మానించారు. ప్రతి ఏటా కలుసు కోవాలని, సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని జమిల్ పఠాన్, శ్రీహరి, కె.నర్సయ్య, హరినాథ్, సుదర్శన్, రౌతు రవి,ఎస్కే బాబు సమన్వయం చేసికుంటూ జయప్రదంగా నిర్వహించారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది

**-అవాంతరాలు ఎదురైనా హామీలు నెరవేరుస్తున్నాం**
**-ఎమ్మెల్యే రాందాస్ నాయక్**
**-లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని పడమటి నరసాపురం రైతు వేదికలో ఆదివారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పంపిణీ చేశారు. జూలూరుపాడు మండల పరిధిలో 24 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అనంతారం గ్రామాన్ని మండ లంలో ఇందిరమ్మ ఇళ్ల పైలెట్ గ్రామంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంపిక చేసి జనవరి 26న లబ్ధిదా రులకు 85 ఇళ్ళను మంజూరు చేసారు. అనంతరం 17 గ్రామాల 270 మంది లబ్ధిదారులకు జూన్ 24న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేసారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలొ మండలంలోని పాపకొల్లు, అన్నారుపాడు, బేతాళపాడు, మాచినపేట,కాకర్ల, సాయిరాం తండా గ్రామాల చెందిన 175 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి(సియంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అవాంతరాలు ఎన్ని ఎదురైనా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విప్లవత్మకమైన అనేక ప్రజా సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడంతొ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 2024 ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వైరా నియోజకవర్గ కేంద్రానికి ఆహ్వానించి రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీని అమలు చేసే పథకాన్ని ప్రారంభించి ఆ పథకాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. మహిళలకు గృహలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతితో ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటును అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకంతో రైతులకు పంట సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి రేషన్ కార్డుదారునికి సన్నబియ్యం అందిస్తున్న ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని తెలిపారు. పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సాకారం చేసిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్నిదని,మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్ రెడ్డి పదవి కాలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి ప్రజల దీవెనలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ల ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కష్టాలను తొలగించేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశారని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్క గ్రామానికి ఇళ్లను మం జూరు చేయలేదని,ప్రశ్నించిన నాయకులను ప్రజలను నిర్బంధాలకు గురి చేశారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను ఫార్మ్ హౌస్ కి పరిమితం చేసారని,ఫార్మ్ హౌస్ లో ఉండి బిఆర్ఎస్ నేతలు అవాస్తవాలను ప్రచారం చేయాలని చూస్తున్నారని, ప్రజలు అవాస్తవాలను నమ్మే పరిస్థితిలో లేరని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల వ్యవధిలోనే అనేక ప్రజా ఆమోదయోగ్యమైన పథకాలను ప్రవేశపెట్టామని,పథకాల ఫలాలు ప్రతి గ్రామంలోని ఇళ్లకు అందుతు న్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని,సమిష్టి కృషితో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మండల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీడీవో తాళ్లూరి రవి, హౌసింగ్ ఏఈ గాడ్విన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, రామిశెట్టి రాంబాబు, లచ్చు నాయక్, దారావత్ రాంబాబు, ధర్మరాజుల వెంకటనారాయణ, ప్రియాంక, ఆర్ కె నాయుడు, తాలూరి అచ్చయ్య, అమ్ము నాయక్, హలావత్ రఘు, లకావత్ రమేష్, సాయిరాం తండా గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ధారావత్ రోజా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
అనారోగ్యంతో బాధప డుతూ వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురు నిరుపేద లకు ముఖ్య మంత్రి సహాయనిధి వరలాంటిదని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మం డల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలోని 10 పంచాయతీలలో 20 మంది లబ్ధిదారులకు 6 లక్షల 46 వేల 5 వందల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహాయనిధి లబ్ధిదారులు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ సహాయనిధి గురించి వివరించి సహాయం పొందేలా అవగాహన కల్పించాలని, వారి వివరాలను మీ కాంగ్రెస్ నాయకులకు తెలియపరచాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదకు సీఎం సహాయనిధి అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు,, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, కట్ట శివ, మడివి నాగేంద్రబాబు, చింతం నరసింహారావు, దుబ్బాకుల రాము, మరకల లక్ష్మారెడ్డి, వీరబోయిన నాగేశ్వరావు, మాయర శ్రీను పోట్రు వెంకటేశ్వరరావు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో సిపిఐ నేత మృతి

**- నివాళులర్పించిన పలు పార్టీల నాయకులు**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మండలం ఎంవి,పాలెం గ్రామానికి చెందిన సిపిఐ మండల సమితి సభ్యుడు కొత్తకొండ రవీందర్(45) గుండెపో టుతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుడికి భార్య ,ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తి, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణ కుమార్, జిల్లా సమితి సభ్యులు ఎడ్డపల్లి శంకరయ్య, లింగా వెంకటనారాయణ, చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , సహాయ కార్యదర్శి బానోతు రామ్మూర్తి , మండల సమితి సభ్యులు పాసంగుల చందర్రావు, ఏలూరి భాస్కర్ , వెన్నం భాస్కర్, పగిళ్ల వీరభద్రం ,ఆరంపుల సైదులు, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ , సిపిఎం జిల్లా నాయకుడు నంద్ర ప్రసాద్, ఎంఎల్ పార్టీ నాయకులు దొండేటి సత్యం, మందడపు వెంకటరమణ, టీఆరెస్ నాయకులు మట్ట వెంకటేశ్వర్లు , బానోత్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వర్షం వల్ల పంటలు ఆగమాగం..

**-పెసర పంటను పరిశీలించిన మాజీ ఏం ఎల్ ఏ చంద్రావతి**
**-నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
గత నాలుగు రోజులుగా కురుస్తున్న తుఫాన్ (వర్షం)వల్ల చేతికొచ్చిన పెసర పంట చెడిపోయి రైతులు నష్టపోయిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అమ్మపాలెం రెవిన్యూ పరిధిలో గల పెసర పంటను ఆమె ఆదివారం స్థానిక రైతులతో కలిసి పత్తి వరి పొలం చేతికొచ్చే సమయంలో వర్షం వల్ల బూజుబట్టి చెడిపోయిన పెసర పంటలను పరిశీలించి దిగులుగా ఉన్న రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు రోజుల నుండి కురుస్తున్న తుఫాను వర్షం వల్ల వాగులు వంకలు పొంగి పొరలి వరి పొలాలలో ఇసుక మేటలు పెట్టయని,వరద ఉద్రుత వల్ల పొలాలు కోతకు గురైనాయన్నారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో నీటి నిలవ వల్ల పత్తి పంటలు నీరుచిచ్చుబడి ఎండిపోతున్నాయని ఎరువులు ఏద్దామన్న ప్రభుత్వం సరిపడ అందించక రైతులు ఇక్కట్లు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వనిది మాటల తప్ప చేతలు లేవని యూరియా కొరతలేదని వ్యవసాయ శాఖ మంత్రి చెబుతున్న సొసైటీ కార్యాలయం చుట్టూ రైతులు గంటల తరబడి ఎందుకు నిలబడుతున్నారు అధికారులు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షం వల్ల నష్టపోయి పంటలను అంచనా వేసి ఎకరాకు 50 వేలు రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె వెంట రైతు భరోసా మండల కన్వీనర్ కిలారు మాధవరావు, మాజీ సర్పంచి చిలుకూరు నాగేంద్రమ్మ, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఖాదర్ బాబు, జడ రాజకుమార్, పూర్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాచలానికి ప్రమాదం ఉంది



**పరిష్కారం చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం దే**

**పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామపంచాయతీలు భద్రాచలంలో కలపాలి.....**

**మోడి,ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు ??**

**మీడియా సమావేశంలో రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్....**

**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) –** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వలన భద్రాచలం పట్టణానికి ప్రమాదం పొంచి ఉందని రాజ్యసభ సిపిఎం ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ అన్నారు.ఆదివారం భద్రాచలం విచ్చేసిన బ్రిటాస్ స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది.ఈ నేపథ్యంలో ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో, భద్రాచల తో పాటు చుట్టు ప్రక్కల ఉన్న పలు గ్రామాలు ముప్పు ముంపుకు గురై ప్రజలు ు నష్టం జరుగుతుందని, జాన్ బ్రిటాస్ తెలిపారు. ప్రతి ఏడాది భద్రాచలం పట్టణ ప్రజలు గోదావరి వరదల ముంపుకు గురై ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది తప్ప ప్రభుత్వాలు శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో రాగానే గోదావరి వరదల తీవ్రత పెరుగు తుందని పోలవరం కాపర్ డ్యాం వల్ల ప్రజలకు రక్షణ లేకుండ పోతుందనిఅయన గుర్తుచేశారు. పోలవరం కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో పునరాలోచించాలని కేంద్రం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో భద్రాచలానికి తీవ్ర నష్టం జరగగా తప్పదు కనుక దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని ఆయన డిమాండ్ చేశారు.

**పోలవరం ప్రాజెక్టు సమస్య పరిష్కరించేది కేంద్ర ప్రభుత్వానిదే..**

పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం గుర్తించినందున పోలవరం బ్యాక్ వాటర్ తో నష్టపోయే గ్రామాల ప్రజలకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి తప్ప పునరావాసం ఇంకా పూర్తికాలేదు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు నిరసనలు తెలుపుతున్నారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవడానికి చూస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి పోలవరం సమస్యను పరిష్కరించాలని, ప్రాజెక్ట్ వ్యయ భారం పునరావాసం, చెల్లింపులు, పోలవరం నిర్మాణం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం బాధ్యతతో పరిష్కరించాలని బ్రిటాస్ సూచించారు..

**భద్రాచలం అభివృద్ధి కోసం ఐదు గ్రామపంచాయతీలు ఇవ్వాలి...**

భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఏపీలో కలిపిన మండలాల్లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భద్రాచలం అభివృద్ధి ఆగిపోయిందని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అవసరాల కోసం ప్రజలు భద్రాచలం రాక తప్పద అన్నారు.తెలంగాణ ఏర్పడక ముందు భద్రాచలంలో కలిసి ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను ఆంధ్రాలో వీలీనం చేయడం ఆ ప్రజలు పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భద్రాచలంలో ఐదు పంచాయతీలు విలీనం అవుతే అభివృద్ధితో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి చేరువతాయన్నారు. భద్రాచలంలో కలవాలంటే కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉందని, భద్రాచలం పై కేంద్ర ప్రభుత్వం మనస్సు పెడితే ఐదు పంచాయతీలు తెలంగాణలో విలీనం అవుతాయని అన్నారు.అలాగే పట్టణ విస్తరణ సహజంగా జరుగుతూ భవిష్యత్ అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల డిమాండ్లను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

**స్వాతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ ను పొగడడం ప్రధాని బాధ్యత రాహిత్యం..**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారతదేశ చరిత్రలో అత్యంత గౌరవనీయమైన సందర్భమని అలాంటి వేదికపై ప్రధానమంత్రి ఒక్క సంస్థను మాత్రమే పొగడటం దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని బ్రిటాస్ విమర్శించారు.దేశ స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కమ్యూనిస్టులు రైతు కూలీలు విద్యార్థులు మహిళలు అందరూ ప్రాణత్యాగాలు చేశారు. అనేక విప్లవకారులు ఉరిశిక్షలు ఎదుర్కొన్నారు. అలాంటి సందర్భంలో కేవలం ఆర్ఎస్ఎస్‌ను మాత్రమే ప్రస్తావించడం చరిత్రను వక్రీకరించడం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని స్వాతంత్ర దినోత్సవ వేదికపై ఇచ్చే ప్రతి మాట దేశానికి మార్గదర్శకం కావాలని కానీ అందుకు భిన్నంగా స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని, బ్రిటిష్ వారికి లొంగిపోయి క్షమాపణలు కోరిన ఆర్ఎస్ఎస్ ను గొప్ప సంస్థగా పొగడడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని బ్రిటాస్ స్పష్టం చేశారు.

**మోడీ ట్రంప్ స్నేహితులైతే సుంకాలు ఎందుకు ??**

అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తుల పై అధిక సుంకాలు వేస్తోంది. రైతులు, పరిశ్రమలు, చిన్న వ్యాపారాలు దీని వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. మోడీ ట్రంప్ నిజం స్నేహితులైతే భారత ఉత్పత్తులపై సుంకాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మోడీ ట్రంప్ సంబంధం మాటలకే పరిమితమైందని, కాని అది ప్రజలకు లాభం లేదని బ్రిటాస్ వ్యాఖ్యానించారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ప్రభుత్వము వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎం.బి నర్సారెడ్డి, భద్రాచలం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీ, కృష్ణ,బండారు శరత్ బాబు, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, కుంజ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలి

**ప్రతి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**గ్రామపంచాయతీ కార్మికుల మండల కమిటీ డిమాండ్**



**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మూడవ మండల మహాసభ ఆదివారం మండలంలోని వినాయకపురం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరె న్స్ సౌకర్యం మరియు ప్రమాద బీమా, అర్హత కలిగిన వారికి కారో బార్ బిల్ కలెక్టర్ గా అవకాశం ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి పంచాయతీ కార్మికుడికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 22మందితో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడిగా యాదగిరి వెంకటప్పయ్య మండల ప్రధాన కార్యదర్శిగా కోడిమి వినోద్, సహాయ కార్యదర్శిగా కొనకళ్ళ మహేష్,మరో సహాయ కార్యదర్శిగా కుంజా బాల రాజు, ఉపాధ్యక్షులుగా సోడెం కన్నా రావు,దేరంగుల వెంకయ్య,కోశాధికారిగా వేల్పుల ముత్తారావు, మండల కమిటీ సభ్యులుగా చిచ్చోడి విజయ్, బేతి రాజు, సీతారాములు మడివి తిరుపతిరావు, గడ్డం సురేంద్ర,యాట్ల వెంక టేశ్వరరావు, మొడియం శ్రీను, కొర్రి మల్లయ్య, మడివి చినబాబు, కట్టం సింగరాజు, కొనసొతు రాంబాబు, భూక్య సురేష్, పల్నాటి రాజాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అమరవీరుడు అయోధ్య..









**సంతాప సభకు వేలాది సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు అభిమానులు**

**నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు**

**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) –** కమ్యూనిస్టు ఉద్యమ వీరుడు, ప్రజా పోరాటాల పుటల్లో చిరస్థాయి స్థానాన్ని సంపాదించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య చారి సంతాప సభ మణుగూరులో పట్టణంలోని కిన్నెర కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు.ఈ సభలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు, అభిమాన గల సహచరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రాణాలు పణంగా పెట్టిన యోధుడు అయోధ్య అని అన్నారు. అయోధ్య నిజమైన కమ్యూనిస్టు యోధుడని, ఐటిడిఏపై 48 గంటల ముట్టడి చేసి చరిత్ర సృష్టించిన ఘనత ఆయనదన్నారు. ప్రజల కోసం నిస్వార్థంగా శ్రమించి, నిరంతరంగా పోరాడిన వ్యక్తి ఆయనే అని బ, ా వో ద్ ్వ ఁ ం తో పేర్కొన్నారు. ప్రశ్నించే అనంతరం పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్ కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు మూగబోయింది. ప్రజా పోరాటాలలో అయోధ్య చారి చేసిన త్యాగాలు అపూర్వం. ఆయన లాంటి నాయకులు మళ్లీ పుడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా నిలబెట్టింది అయోధ్యేనని, తన రాజకీయ భవిష్యత్తుకు సిపిఐ, అయోధ్య చారి ఇచ్చిన పునాది ఎప్పటికీ మరచిపోలేను.ఆయన త్యాగాలు,చూపిన దారి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని కంటతడి పెట్టుకున్నారు.రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు నివాళులు సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, వేలేరుపాడు మండల కార్యదర్శి మునీర్, ఏఐటీయూసీ నాయకులు రామ్ గోపాల్, బీజేపీ జిల్లా నాయకురాలు సరస్వతి, తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సంఘ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు వలసల వెంకటరామారావు, శైలజ తదితరులు ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## శివశక్తి దండు సారయ్యను వరించిన జాతీయ బంగారు నంది, పద్మచక్ర అవార్డులు



రవీంద్రభారతిలో బాబూమోహన్, మధుసూధనాచారి చేతులమీదుగా అవార్డులను అందుకున్న దండు సారయ్య



**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణానికి చెందిన శివశక్తి దండు సారయ్యకు (సారిక) వల్లూరి ఫౌండేషన్ జాతీయ బంగారు నంది, పద్మచక్ర అవార్డులు లభించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాదు రవీంద్రభారతిలో ఆదివారం ఈ అవార్డుల ప్రదానం వేడుక అట్టహాసంగా జరిగింది. ఈ మేరకు జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ శివశక్తి దండు సారికకు బంగారు నందితో పాటు పద్మచక్ర అవార్డులను అందించి గౌరవించింది. బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూధనాచారి, సినీనటుడు, భాజపానేత బాబూమోహన్ ల చేతులమీదుగా శివశక్తి దండు సారిక జాతీయ బంగారు నంది, పద్మచక్ర అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా దండు సారిక మాట్లాడుతూ.. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ తరఫున శివశక్తిగా తానుచేస్తున్న పనులు, సేవలకుగాను నేడు హైదరాబాదులోని రవీంద్రభారతిలో తనకు బంగారు నంది, పద్మచక్ర అవార్డులు ప్రముఖుల చేతులమీదుగా తాను అందుకోవడం మిక్కిలి సంతోషంగా ఉందని తెలిపారు. శివశక్తి అయిన తనకు ఇంతటి గొప్పగౌరవం లభించడం ఎంతో సంతోషంగా ఉందని, తనకు ఇంతటి గౌరవాన్ని అందిస్తోన్న రాష్ట్రప్రభుత్వ సౌజన్యంలోని జీసీఎస్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, తన సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ ఇలానే కొనసాగిస్తానని ఈ అవార్డులతో తనబాధ్యత మరింత పెరిగిందని శివశక్తి దండు సారిక పేర్కొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం నాయకులు




**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో అర్హులకు కాదని అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సిగ్గుచేటని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకత్వం ప్రచారం చేస్తుందని,ఈ పద్ధతి సరైంది కాదని అన్నారు.ఈ పథకం పేరుతో కాంగ్రెస్ పార్టీ ల ఫిరాయింపులకు పాల్పడుతోందని విమర్శించారు.అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ అడిగిన మండల నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయించి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పర్యటన కొనసాగించడం దుర్మార్గమన్నారు.ఎమ్మెల్యే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని శ్రీధర్ హెచ్చరించారు.అరెస్ట్ కాబడిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్,పార్టీ మండల కమిటీ సభ్యులు బోడాభిమిత్ర,మాలోత్ రాములు,ఊర్ల వెంకటేశ్వర్లు,వలమల చంద్రావు,పార్టీ శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

**ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలుపరచాలి**

**ప్రభుత్వ ఆదేశాలను దిక్కరిస్తూ నిర్మాణ పనులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణం చేస్తున్న వారికి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం ఎటువంటి పనులు చేయరాదు. ఇచ్చిన నోటీసులు లెక్కచేయకుండా నిర్మాణ పనులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి .ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మిస్తున్న భవన నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని సేవల సేన మండల అధ్యక్షుడు అన్నారు.అక్రమ నిర్మాణం చేపట్టిన వారికి పంచాయతీ అధికారి నోటీసులు అందించినప్పటికీ నోటీసుని లెక్కచేయకుండా ఏజెన్సీ చట్టాలు మా చుట్టాలు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా అహంకారంగా వ్యవహరిస్తూ బహుళ అంతస్తు నిర్మాణాన్ని నిర్మిస్తున్నారు. ప్రతిరోజు బహుళ అంతస్తు నిర్మాణ పనులు చేపడుతూ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.అధికార యంత్రాంగం ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు పొందకుండా బహుళ అంతస్తులను నిర్మిస్తున్న దారులకు పంచాయతీ కార్యదర్శి నోటీసులను అందజేశారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఎటువంటి పనులు చేయకూడదని హెచ్చరించారు. ఎవరైనా భవన నిర్మాణాలు చేపడితే తప్పనిసరిగా అనుమతులను పొందాలని ఎటువంటి అనుమతులు పొందకుండా భవన నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేస్తున్న వారికి విద్యుత్ శాఖ ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని అన్నారు. పంపకాల పరంగా కోర్టుల్లో కేసు నడుస్తున్న భూములలో ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట రాదని హెచ్చరించారు. ఇటువంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం కుదరదని అన్నారు. మండలంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులను వెంటనే కూల్చివేయాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. నోటీసులు జారీచేసిన ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలని బహుళ అంతస్తు భవనాన్ని కూల్చివేయాలని గిరిజనులు కోరుతున్నారు. లేనియెడల ఏజెన్సీ చట్టాలను ధిక్కరిస్తూ నిర్మిస్తున్న బహుళ అంతస్తుల దారులపై కోర్టుని ఆశ్రయిస్తామని అన్నారు.

**అనుమతులు లేని నిర్మాణాలను కూల్చి వేయాలి**



సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అధికారులు అమలు చేయాలని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఎటువంటి బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపట్టిన వెంటనే కూల్చి వేయాలని తప్పనిసరిగా ఎవరైనా భవన నిర్మాణాలు చేపడితే అనుమతులు పొందిన తర్వాతే నిర్మించుకోవాలని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజనుల హక్కులను ఎవరైనా కాల రాయాలని ప్రయత్నిస్తే సేవాలాల్ సేన తగిన గుణపాఠం చెప్తుందని హెచ్చరించారు. వివరణ కోసం చరవాణి ద్వారా పంచాయితీ కార్యదర్శిని సంప్రదించగా స్పందించలేదు.

## మాజీ ఎంపీ సురేందర్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ సీనియర్ మోస్ట్ నాయకులు, భీష్ముడు, పలుమార్లు ఎంపీగా ఎమ్మెల్యేగా పనిచేసిన పెద్దలు, లెజెండ్ రామసహాయం సురేందర్ రెడ్డిని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూ ఘర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. నయీమ్ ఖురేషి తో పాటు మాజీ ఎంపీకి అత్యంత సన్నిహితులు, ఖమ్మంకు చెందిన ప్రముఖులు డా. షైక్ ఖలీల్ భాయ్,డా. షైక్ ఖాదర్,షైక్ వసీం,సీనియర్ జర్నలిస్టు వహాబ్,ఉర్దూ ఘర్ కార్యదర్శి ఎండీ షరీఫ్, జమీల్ ఉన్నారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి- సిఐ నాగరాజు



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలంలోని ఏజెన్సీ ప్రాంతాలలో రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుందనీ సీఐ నాగరాజ అశ్వారావుపేట మండలంలోని దిగువ ప్రాంతాల ఏజెన్సీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశామని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకున్నిటీ కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేయాలని సీఐ నాగరాజు మండల ప్రజలను కోరారు.

## వర్ష ప్రభావంతో ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలలో ఉండాలి : తహసిల్దార్ భగవాన్ రెడ్డి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** అల్పపీడనద్రోణితో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని తహసిల్దార్ భగవాన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. ఆదివారం రాత్రి 8 గంటల తరువాత అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ తెలపడంతో వర్ష ప్రభావానికి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా పలు జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు.వర్షాలు పడే సమయంలో ఇళ్లల్లో నుంచి ప్రజలు బయటకు రాకుండా ఉండాలని ఈ క్రమంలోనే గ్రామాలలో వరద ప్రవాహం నీరు అధికంగా ప్రవహించే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులను కోరారు. వర్షాల కారణంగా విద్యుత్ స్తంభాలను, ఇళ్లల్లో ఉన్న విద్యుత్ వైర్లను ముట్టుకోకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.

## అయోధ్య దశ దిన కర్మలకు హాజరైన పోలెబోయిన శ్రీవాణి, తిరుపతయ్య





కరకగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)– సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా,జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్, బొల్లోజు అయోధ్య చారి కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం జరిగిన అయోధ్య దశ దిన కర్మలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి, తిరుపతయ్య హాజరై అయన చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## జోరు వానలో విద్యుత్, పోలీస్ వారి పనితీరు భేష్..

### విద్యుత్ వైర్ తెగడంతో అప్రమత్తమైన అధికారులు





దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – అల్పపీడనంతో భారీ వర్షాలు కురుస్తున్న క్రమంలో వర్షంతో పాటు గాలులు వీస్తున్న దిశలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం సాయంత్రం చెట్లు విరిగిపడి11 కేవీ వైర్ తెగి పడ్డాయి. స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి వైర్ తెగిపడిన ప్రదేశానికి వెళ్లి జోరు వానను సైతం కూడా లెక్కచేయకుండా పోలీసు వారి సహాయ సహకారాలతో తెగిపడిన విద్యుత్ వైర్ కు మరమ్మత్తులు చేపించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించి ఎటువంటి ప్రమాదం జరగకుండా ప్రజలను కాపాడటంతో దమ్మపేట, మందలపల్లి గ్రామాల ప్రజలు విద్యుత్, పోలీస్ అధికారుల పనితీరును అభినందిస్తున్నారు. సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు లైన్మెన్ శ్రీనివాసరావు, ప్రసాద్, సిబ్బంది ఎస్ కే వలి, నాగ ముత్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ నాయకులు





కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో ఆదివారం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన 29 బిఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం సొసైటీ డైరెక్టర్ శిరంశెట్టి రామారావు,సాయిల రామారావు,దుద్దుకూరి దామోదర్, సాయిల రమేష్, శిరంశెట్టి అన్వేష్, నరసింహారావు, యలమందల వెంకటేశ్వర్లు పలు టిఆర్ఎస్ పార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ లో చేరిన నాయకులను సమన్వయ చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని, వారిని తమ కుటుంబ సభ్యులుగా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, మండల నాయకులు నున్నా రంగారావు, దుద్దుకూరి నరసింహారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, శిరంశెట్టి భూపతిరావు, గుంటక నరసింహారావు, ఆర్ కె నాయుడు, చౌడం నరసింహారావు, వేల్పుల నరసింహారావు, దారావత్ రాంబాబు, కొండెం జోగారావు, ప్రియాంక,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ విస్తృత సమావేశం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణంలోని షాన్బాగ్ ఫంక్షన్ హాల్లో కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ నిర్వహణ సన్నాహక విస్తృత సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు చక్రధర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఖాదర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, కిన్నెరసాని కాలేజీ ప్రిన్సిపాల్ గోగ్గేలా రమేష్, కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ దేవదాస్‌లు పాల్గొన్నారు. మూడు నెలల్లో జరగనున్న స్వర్ణోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు 15 ప్రత్యేక కమిటీలు చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ 1975లో ప్రారంభమైన కిన్నెరసాని గురుకుల పాఠశాల నుండి వేలాది మంది ప్రతిభావంతులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తుచేశారు. కన్నతల్లి లాంటి ఈ పాఠశాల అభివృద్ధికి అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కమిటీల పేర్లను త్వరలోనే తెలియజేస్తామన్నారు . ఇప్పటి వరకు 800 మంది పూర్వ విద్యార్థులు గూగుల్ షీట్ ద్వారా నమోదు చేసుకున్నారని, ఇంకా నమోదు కానీ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో గతంలో సేవలందించి మృతిచెందిన ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల స్మరణార్థం ఒక నిమిషం మౌనం పాటించారు. అలాగే స్వర్ణోత్సవ వేడుక విజయవంతం కావాలన్నదే అందరి అభిలాష అని, ప్రతి ఒక్కరి సలహాలు, సూచనలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సమావేశానికి వేదికను ఏర్పాటు చేసి, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఖాదర్ కి కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సన్నాహక సమావేశంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, చెరుకూరి శేఖర్ బాబు పర్యవేక్షించారు.

# జవాన్ అనిల్ మృతికి దక్కని గౌరవం

## -జవాన్ మృతి పట్ల స్పందించని రాష్ట్ర సీఎం మంత్రులు- గిరిజన నేత అజ్మీర వీరన్న

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగష్టు 17) మండలంలోని మారుమూల కెరియర్ తండా వాసి జమ్మూ కాశ్మీర్ దేశ సంరక్షణలో భాగంగా ఎల్ఓసిలో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ వీరమరణం పొందిన అతనికి రాష్ట్ర ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వటం లేదని గిరిజన నాయకులు అజ్మీర వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు మాట్లాడుతూ

అనిల్ కుమార్ భారత సైన్యంలోని 23మ మరాఠ లైట్ ఇన్ఫెంట్రీ (ఎంఎల్ఐ) బెటాలియన్ లో 13సంవత్సరాల నుండి దేశ సంరక్షణ నిర్విరామంగా సేవలు అందిస్తున్నాడన్నారు. జమ్ము కాశ్మీర్ లో గల శ్రీనగర్ ఎల్వోసీ (లైన్ అఫ్ కంట్రోల్ ) లో సేవలు అందిస్తున్న అనిల్ కుమార్ ఈ నెల 11న కుంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అనిల్ కొండ పై నుండి కిలోమీటర్ లోతు గల లోయలో పడి పోవడంతో మృతి చెందినట్లు తెలిపారు.


**దేశం కోసం ప్రాణాలర్పించిన అనిల్ పట్ల వివక్ష**

బోర్డర్ ఆపరేషన్ లో సైనికుడు ప్రాణాలు కోల్పోతే అ సైనికుడి డెడ్ బాడీ స్వరాష్ట్రానికి వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర గవర్నమెంట్ తరుపున రాష్ట్ర గవర్నర్ గాని, రాష్ట్ర ముఖ్యమంత్రి గాని వారు అందుబాటులో లేకపోతే మినిమం జిల్లా కలెక్టర్ లేదా ఓ క్యాబినెట్ మినిస్టర్ గారు వచ్చి గౌరవ వందనం సమర్పించాలి. ఆ సైనికుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా సహకారంగా ఉండాలి. ఆర్థికంగా, ఆ సైనికుడి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వం స్థలం కేటాయించాలి. కానీ అనిల్ గారి విషయం లో అవేమి జరగలేదని అజ్మీర వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎమ్మెల్యే మారవుతు రామదాసు నాయక్ మాత్రమే హాజరై నారని వారి నుండి



ఎలాంటి ఆర్థిక ప్రయోజనం, కుటుంబానికి భరోసా లభించ లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన అగ్నివీర్ మురళి నాయక్ ప్రాణాలు కోల్పోతే ఆ ప్రభుత్వం వారి కుటుంబానికి వెన్ను దన్ను గా ఉండి రూ. కోటి, వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వ స్థలం ఇవ్వటంతో పాటు మురళి నాయక్ విగ్రహం సైతం నెలకొల్పడం జరిగిం దన్నారు. అనిల్ కుటుంబానికి అండగా లంబాడా సంఘాల ఐక్య కార్య చరణకు పూనుకుంటామని అనిల్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకునేలా పోరాటాని సైతం వెనకాడేది లేదని ఆయన తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు చిన్నారి లక్ష్మీప్రణీతకు ఆశీస్సులు




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర చిన్నారి లక్ష్మీప్రణీతకు తన ఆశీ స్సులు అందజేశారు. శెట్టి పల్లి వెంకటేశ్వర రావు మనుమరాలు డాక్టర్ కుసుమరాజు రవికుమార్-మాలతి దంపతుల జ్యేష్ఠ పుత్రిక లక్ష్మీప్రణీత నూతన పట్టు వస్త్రాలంకరణ,ఖమ్మం సత్యసాయి నగర్ రోడ్డు నంబర్ 8లో నిర్మించిన నూతన గృహ ప్రవేశం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు,శీలంశెట్టి వీరభద్రం,రేగళ్ల కృష్ణప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి లక్ష్మీప్రణీతను ఆశీర్వది ంచారు. ఆమె తల్లిదండ్రులు డాక్టర్ రవికుమార్-మాలతి,తాతలు వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఎంపీ వద్దిరాజు చిన్నారి లక్ష్మీప్రణీతకు ఆశీస్సులు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చిన్నారి లక్ష్మీప్రణీతకు తన ఆశీస్సులు అందజేశారు.శెట్టిపల్లి వెంకటేశ్వర రావు మనుమరాలు డాక్టర్ కుసుమరాజు రవికుమార్-మాలతి దంపతుల జ్యేష్ఠ పుత్రిక లక్ష్మీప్రణీత నూతన పట్టు వస్త్రాలంకరణ,ఖమ్మం సత్యసాయి నగర్ రోడ్డు నంబర్ 8లో నిర్మించిన నూతన గృహ ప్రవేశం వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు,శీలంశెట్టి వీరభద్రం,రేగళ్ల కృష్ణప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి లక్ష్మీప్రణీతను ఆశీర్వది ంచారు. ఆమె తల్లిదండ్రులు డాక్టర్ రవికుమార్-మాలతి,తాతలు వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, వారి కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

# ఖమ్మంలో నిర్వహించిన TCA ప్రెస్ మీట్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) జనరల్ సెక్రటరీ శ్రీ ధారం గురువా రెడ్డి గారు ఈరోజు ఖమ్మం పట్టణంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (TCA) యొక్క క్లబ్ విధానం మొత్తం కూడా అవినీతితో నిండినదనీ, నిధుల వినియోగం పూర్తిగా అక్రమమనీ, సిఏజి మార్గదర్శకాలను తప్పుదోవ పట్టించేందేననీ ఆయన తీవ్రంగా విమర్శించారు. హకా వారి స్వంత ఆడిటర్ల ద్వారానే ఆ వివరాలు తిరస్కరించబడుతున్నా, 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల ఖాతాలను TCA జనరల్ బాడీ అక్రమంగా ఆమోదించిందని వివరించారు. 2023 అక్టోబరులో నాలుగు ఎఫ్ఐఆర్ లతో పోలీస్ కేసులు నమోదు చేసినప్పటికీ, అంతకు ముందు కార్యదర్శులపై లేదా సంబంధిత సరఫరాదారులపై ఎటువంటి చర్య తీసుకోలేదని తెలిపారు. న్యాయమూర్తి ఎల్. నాగేశ్వరరావు కమిటీ (SMC) చేసిన సంస్కరణలను TCA పూర్తిగా విస్మరించిందనీ, నేరాలపై ఉన్న వారిని ఇప్పటికీ హెూదాలలో కొనసాగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2022-23 మరియు 2023%-%-24 ఆర్థిక సంవత్సరాల TCA ఆడిట్ నివేదికలు కాపీ చేయబడిన వేరు వేరుగా చూసించ డమేనని, వీటిలో తీవ్రమైన లెక్కల లోపాలు, నిర్లక్ష్యం మరియు ప్రజా ధనాన్ని కోట్లు రూపాయల మేర కాజేసిన విధానాన్ని ప్రదర్శించారు. జట్లు పెట్టని క్లబ్‌లు, BCCI నియమాలను తీర్చని సంస్థలు కూడా ఓటు హక్కుతో చూపబడ్డాయని అన్నారు. గత 10 సంవత్సరాలుగా జిల్లాల్లోని కొన్ని క్లబ్‌లు మౌలిక వసతుల పేరుతో అబద్ధపు నివేదికలు ఇవ్వడంతో నిధులు దుర్వినియోగమయ్యాయని చెప్పారు. TCA ద్వారా రూ.200 కోట్లకు పైగా దోచుకున్నారని, రూ.12 కోట్లకు పైగా జిల్లాల క్రికెట్



పేరుతో దుర్వినియోగం చేసిన విషయంలో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని వివరించారు. అవినీతిలో ఉన్న వారిపై ఖమ్మం మరియు పరిసర జిల్లాల పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కోరుతూ, గ్రామీణ ప్రాంతాలలోని యువ క్రికెట్ టీంలు, వారి తల్లి దండ్రులు ఈ అపకర్మల నుండి కాపాడబడాలని అన్నారు. TCA స్థాపించి 90 ఏళ్లు గడిచినా ఇప్పుడు కూడా రాష్ట్రంలో ఎక్కడా సరైన క్రికెట్ మౌలిక వసతులు కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని గౌరవ మంత్రులు, ఎంపీలు ఈ అవినీతి కుంభకోణంపై గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రెస్ మీట్‌లో పాల్గొన్నవారు:** డా. ప్రదీప్ కురపాటి -అధ్యక్షుడు, TCA ఖమ్మం, వీరేశ్ గౌడ్ - కార్యదర్శి, TCA ఖమ్మం, టి. జయపాల్ - వారంగల్ జోన్ కార్యదర్శి, TCA, చిత్తరంజన్, అలీం, డా.విడి రాజీవ్, సీనియర్ క్రికెటర్లు: కొండా యాదవ్, వీర్ల రవి, వెంకట్, నరేశ్, నజీర్, నవీన్, కొండా శ్రీను, జోజి చకో, మహిళా క్రికెటర్లు: రాధిక, అంజలి, వాణి, పద్మ, ఇతర TCA స్థానిక ప్రతినిధులు.

# వర్షాలతో నేలవారిన పత్తి

## రూ. వేలాది పెట్టుబడి వర్షార్పణం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 17)ఎడతెరిపి లేని వర్షాలతో రైతు అవస్థలు పాలవుతున్నాడు. రూ. వేలాది పెట్టుబడి పెట్టి సంరక్షించుకుంటున్న దశలో పంటలు వర్షాలకు నేల వారటంతో రైతు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళాడు. చీమలపాడు రేలకాలపల్లి మోట్ల గూడెం ప్రాంతాలలో వర్షాలతో వరదలు పడి పత్తి చేను కొట్టుకుపోయాయి కొన్ని చేలు ఇసుక మేటలు వేశాయి. పంట చేలు జలదిగ్బంధము కావడంతో వాటిని ఎలా సంరక్షించుకోవాలో తెలియని పరిస్థితి దాపురించింది.



**పొంగుతున్న వాగులు..నిలిచి రాకపోకలు**

కారేపల్లి మండలంలో వాగులు అలుగులు పొంగి ప్రవహిస్తున్నాయి పేరేపల్లి నాగరాజు కట్టు బుగ్గ వాగు పొంగి పొర్లుతుండంతో పేరేపల్లి - గుంపెళ్లగూడెం గ్రామాల మధ్యగల కల్వర్టు పై నుండి నీరు ప్రవహిస్తుం డడంతో ఆ దారి వెంట రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఖమ్మం నుండి మాదారం వెళ్ళు ఆర్టీసీ బస్సు పేరుపల్లి వరకు నడుస్తుంది. బుగ్గ వాగు పక్కనే పేరుపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండడంతో ఆ కాలనీ జలది గ్బంధం అయింది. అధికారులు ఆ కాలనీ సందర్శించి కాలనీవాసులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. డబల్ బెడ్ రూమ్ కాలనీ వెంట రక్షిత గోడ నిర్మాణం చేస్తామన్న ప్రజా ప్రతినిధుల హామీలు నీటి మూటలు గానే ఉన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొడితల గూడెం పెద్ద చెరువు అలుగు పొంగి పోతుండడంతో లలితాపురం నుండి తొడిత లగూడెం మార్గం వెంట రాకపోకలు నిలిచి పోయాయి.